విషయము నెం. 130 :

విషయము :- అదనపు అభియోగ పక్ష న్యాయవాది, విశాఖపట్నంలో - వుడా తరపున నియామకం గూర్చి.

---

ఎజెండా నోటు :

నగరాభివృద్ధి సంస్థ తమ తీర్మానం నెం.64, తే/08-07-1987దిలో పని భారం వలన యిద్దరు అభియోగ పక్ష న్యాయవాదులను, ఒకరు హైదరాబాదు నందున, మరియొకరు విశాఖపట్నంలోను, వుడా తరపున నియామకం చేయుటకు తీర్మానము చేసి యున్నారు. ఆ తీర్మానం ప్రకారం అడ్వకేట్ జనరల్,హైదరాబాదు వారిని జిల్లా జడ్జి, విశాఖపట్నం వారిని, న్యాయవాది నియామకానికి సంబంధించిన జాబితా పంపమని, లేఖ వ్రాయడమైనది.

అడ్వకేట్ జనరల్, హైదరాబాదు వారి నుండి జాబితా యింకా రావలసి యున్నది. జిల్లా జడ్జి, విశాఖపట్నం వారి నుండి అయిదుగురు పేర్లు కలిగియున్న జాబితా వరుసగా వచ్చియున్నది.

జాబితా వివరములు :

సర్వశ్రీ
1. ఎల్.జగన్నాథం,
2. పి.వి.నారాయణ రావు,
3. ఎల్.రామచంద్ర రావు,
4. శ్రీమతి బి.మహేశ్వరి.,
5. శ్రీమతి యన్.వి.విజయలక్ష్మి,

5 గురి న్యాయవాదుల తాలూకా వ్యక్తిగత పరిమాణములు, వివరణలో పొందు పరచి, జత పరచడమైనది. న్యాయస్థానమందు వారి అనుభవము, వారి కీర్తి, పని, దృష్టిలో ఉంచుకొని, జిల్లా జడ్జి వారు వారి యొక్క అభిప్రాయం తెలుపుతూ వరుస క్రమములో జాబితాను ప్రతిపాదించినారు.

ప్రభుత్వం వారి యొక్క లేఖ నెం.1469/బి1/85-2,ఎం.ఎ., తే/05-12-1985దీ ప్రకారము న్యాయవాదినియామకం నగరాభివృద్ధి సంస్థ చేయుటకు అధికారములు పొందుపరచి యున్నారు.

అందువలన, పైన చూపబడిన అయిదుగురి న్యాయవాదుల నుండి ఒక న్యాయ వాదిని నియామకం చేయుటకు సంస్థ ముందుంచడమైనది. యిందులో జిల్లా న్యాయవాది న్యాయాధిపతి వారిలేఖను కూడా జత పరచడమైనది.

24/10/87.

**SUBJECT NO.130**

Resolved to appoint Sri L.Jagannadham as Additional Standing Counsel, VUDA at Visakhapatnam initially for a period of 3 years subject to payment of Retaining Fee of Rs.200/-P.M. and usuallconditions.

[signature] 24/10/87.

CHAIRMAN

శ్రీ యల్. జగన్నాధంను అదనపు స్థాయి యోంగ
పక్ష న్యాయవాదిగా తొలుత 3 సంవత్సరముల
కాలపరిమితి నిశ్చయిస్తూ, నెలకు రూ. 200/-
(రూపాయలు రెండువందలు) ప్రతిధారణ రుసుము
చెల్లించుటకు మరియు సాధారణ షరతులపై
నియామకము చేయుటకు తీర్మానించడమైనది.

[signature]
24/10.